# ప్రేమదాసు

**జి. రామకృష్ణ**

అతడు పార్కులో ప్రవేశించాడు.

మామూలు ప్రకారం నాలుగువైపులా గాలిస్తూ తిరుగుతున్నాడు. పార్కు కళకళ ఫరవాలేదని అతని అంచనా. కళకళ అంటె అతని నిర్వచనం వేరు. చెట్లన్నీ చక్కటి పూలతో శోభాయమానంగా వున్నంత మాత్రాన కళకళ కాదు. పిల్లలూ పెద్దలూ తప్ప తిప్పలుగావచ్చి పార్కు నేత్ర పర్వంగా [illegible] వున్నంత మాత్రాన కళకళ కాదు. అతని నిర్వచనంలో 'కళకళ' అంటె ఎక్కువమంది యువతులు స్వేచ్ఛగా రావడం అన్నమాట. స్వేచ్ఛగా అంటే పురుషులెవరూ తైనాతీగా వెంటలేక పోవడం అని అతని భావ్యం.

ఒకచోట బల్లమీద ఒక యువతి ఒంటరిగా కూర్చుంది. ఆమె వయస్సు ఇరవై సంవత్సరాలుండవచ్చు.

అందంగావుంది. ఇక అంగ ప్రత్యంగ వర్ణన అవసరం లేదనుకుంటాను. మరి 'అందం' అంటే అతనికేమైనా ప్రత్యేక నిర్వచనం వుందేమో నాకు బాగా తెలియదు. అయితే అందంగావున్న యువతులతో అతను పరిచయంకోసం తంటాలు పడుతుంటాడు. 'పరిచయం' అనే పదానికి కూడ అతని నిఘంటవులో వేరే అర్థం వున్నట్లు తోస్తుంది. అయినా ప్రతి పదానికి అతని నిర్వచనం ఎలా వుంటుందో చెప్పడం కష్టసాధ్యం. ఆ నిర్వచనాలు మీరే గ్రహించుకో గలగాలి.

అతని దృష్టిలో కూడా ఆమె అందకత్తే నని తెలుస్తోంది. ఎందువల్లనంటే అతడు ఆమె కూర్చున్న బల్లవైపే వెళ్తున్నాడు.

ఆమె ఒంటరిగా వున్నదని వేరే చెప్ప నవసరంలేదు. ఆమెవైపు వెళ్తున్నాడంటేనే ఆమె ఒంటరి అని అర్థం. ఆమె ఏదో మాగజీన్ చూసుకుంటోంది.

అతడు బల్ల సమీపించి 'ఎక్స్‌క్యూజ్ మి మేడం, మే ఐ సిట్ హియర్?' అని అతి వినయంగా ఆమె అనుమతి కోరారు.

ఆమె ఒక ప్రక్కకు జరిగి 'కూర్చోవచ్చు' అని ముక్తసరిగా జవాబిచ్చింది.

పార్కులో ఖాళీగావున్న బల్లలు చాలా వున్నాయి. కాని ఇక్కడ పరిస్థితులు అతనికి అనుకూలంగా వుండటంవల్లనే ఇటు వచ్చాడు.

అతడు బల్లకు ఒక ప్రక్కగా కూర్చున్నాడు. కొన్ని క్షణాలు మౌనంగా గడిచిపోయాయి.

అతనికి ఆ సాయంకాలపు ప్రతిక్షణమూ చాలా విలువయిందే ఎలా వుపక్రమించడమా అని ఆలోచిస్తున్నాడు. ఒక నిర్ణయానికి వచ్చాడు.

'ఎక్స్‌క్యూజ్ మి మేడం, మే ఐ స్మోక్?' అని అడిగాడు కొట్టించిన వినయంతో.

ఆమె మరికొంచెం ప్రక్కగా జరిగి 'కాల్చుకోండి,' అంది.

అతడు సిగరెట్టు ముట్టించాడు. విలాసంగా పొగ వదులుతున్నాడు. మూడు నాలుగు దమ్ములుపీల్చి అవతల పారేశాడు.

అప్పటికి ఆమె మాగజిన్ చూడడంపూర్తి అయింది.

ఆమెతో మాట్లాడాలని అతని తహతహ.

'మేడం! ఒకమారు అది చూడనిస్తారా?' అని చేయి చాచాడు నాటకంలో యాక్టరు మాదిరి.

ఆమె ముభావంగా మాగజిన్ అతని చేతికిచ్చింది.

అతడు ఆమె ముఖంలోకి, కళ్ళలోకి ఒక్క చూపు చూచాడు. ఆ చూపు సుముఖాణంగా పనిచేయాలని అతని వుద్దేశం. మాగజీన్ అందుకుని గబగబా బొమ్మలు చూస్తున్నాడు, క్షణాలు పరుగెత్తుతున్నందుకు

## చిక్కుప్రశ్న

హాస్టలు కెడుతూంటే సుబ్బారావుకి అప్పారావు తగిలాడు.

అప్పారావు: ఒరేయ్ ఒక చిక్కు ప్రశ్న ఇస్తా—సమాధానం చెప్పచూదాం. మా అమ్మ ఓ బిడ్డను కన్నది—అది మాఅన్నా కాదు, అక్కా కాదు, చెల్లీ కాదు, తమ్ముడూ కాదు— ఎవరు చెప్పకో—

సుబ్బారావు:— ఏమో— నువ్వే చెప్పు.

అప్పారావు:— నేనే!

సు: హాహాహా. బలేవుందిరా. వస్తా.

సుబ్బారావు అక్కడినుంచి హాస్టలుకెళ్ళి అక్కడ ఇదే మళ్ళీ చెప్పాడు.

"ఒరేయ్ రూం మేట్లూ—ఈ చిక్కుప్రశ్న విడదీయండి చూదాం—మాఅమ్మ ఓ బిడ్డను కన్నది. అది మా అన్నా కాదు -అక్కా కాదు - చెల్లీ కాదు తమ్ముడూ కాదు. ఎవరు చెప్పుకోండి—ఏం లాభం లేదూ— చెప్పలేరూ ?"

"మాకు తెలీటం లేదు— నువ్వేచెప్పు"

"హాహా! ఈమాత్రం తెలీదురా—అప్పారావు"

# ★ ప్రేమదాసు ★

అతనికి ఆవేదన ఎక్కువవుతోంది.

మధ్యలో ఒకసారి ఆమెవైపు చూచాడు. ఆమె ప్రక్కనున్న నైట్‌క్వీన్ చెట్టుకొమ్మ అందుకుని చిన్నగ త్రిక్కోస వాసనచూస్తోంది. ఆభంగిమచూసి అతడు వికలచిత్తుడయ్యాడు. తాను కాలం వ్యర్థం చేస్తున్నట్లు చింతించాడు. మాగజిన్‌మీద దృష్టిలేదు.

ఆమెవైపు తిరిగి 'మేడం!' అని పిలిచాడు తెచ్చిపెట్టుకున్న మర్యాదతో.

ఆమె అతని వైపు చూసింది ఎందుకు పిల్చాడోనని. కాని అతడేమీ మాట్లాడలేదు. పెరిగిపోతున్న ఆశతో ఆమె నేత్రాల్లోకి చూచాడు.

ఆమె ప్రక్కకు తిరిగింది. నిశ్శబ్దం మరో నాలుగయిదు నిమిషాలు ప్రింగేసింది. సూర్యుడస్తమించాడు. చల్లగాలి హాయిగా వీస్తోంది.

అతనిలో ఆశలు రెపరెప కొట్టుకుంటున్నాయి.

'మేడం!' అన్నాడు మరోసారి.

ఆమె తిరిగి అతడివైపు చూసింది పిలిచిన కారణం తెలుసుకుందామని.

అతడు అదే ధోరణిలో చూస్తూ 'మేడం! ఎక్స్‌క్యూజ్ 'మి. మీ పరిచయ భాగ్యంనాకు కలుగజేస్తారా? నాపేరు మూర్తి. ఎం. ఏ. చదువుతున్నాను. మా ఫాదరు ఇండస్ట్రియలిస్టు'అని అన్నాడు పెద్ద సంస్కారంవున్న వాణ్నే సుమా అని అర్థం వచ్చేటట్లు.

ఏమి సమాధానం ఇవ్వాలో ఆమెకుతోచలేదు. కాని తనపేరన్నా చెప్పకపోతే మర్యాదకి భంగంకదూ! అందుకని 'నాపేరు సుధ అంటారు. మెడిసిన్ చదువుతున్నాను,' అని చెప్పింది.

ఆమె పలికినందుకు అతడు సంతోషించాడు. జయానికి నాంది పలికినట్లు మురిసిపోయాడు.

'మీది ఏ వూరండి?' అని ప్రశ్నించాడు సంభాషణ సాగించడానికి.

'ఈ వూరే. మా ఫాదరు ఎడ్వకేటు' అని జవాబిచ్చింది,

సహజంగా అతడు ఆడవాళ్ళతో మాట్లాడే చొరవలో ఇప్పుడు ఆమెతో మాట్లాడలేకపోతున్నాడు. అయినా ప్రయత్నలోపం చేయడంలేదు.

'సుధగారూ!' అని పిలిచాడు. ఆమెవైపు కొంచెం జరిగి మాగజిన్ ఆమెచేతికందిచ్చాడు.

ఆమె బల్లమీదనుంచిలేచి ప్రక్కనున్న పచ్చగడ్డిమీద కూర్చుంది.

అది తనకు అపజయం సూచకమా అని ఒకక్షణం ఆలోచించాడు. అలా అయ్యేందుకు వీలు లేదని మరుక్షణంలో కృతనిశ్చయుడయ్యాడు.

రెండు మూడునిమిషాలు గడిచాయి. అతడుకూడ బల్లదిగి ఆమెకుకొంచెంఎడంగా గడ్డిమీద కూర్చున్నాడు.

'సుధగారూ! నేను మీమనస్సు నొప్పించానా, ఇక్కడకొచ్చి కూర్చున్నారు?'అని నెమ్మదిగా అడిగాడు.

'లేదు' అంది ఆమె.

తిరిగి ప్రారంభించాడు: "అదేమిటో నాకే విచిత్రంగా వుందండి. ఇతరులు నాతో పరిచయం చేసుకుందామని ఎంతగా ప్రయత్నించినా నేనే విముఖంగా వుంటాను. కాని ఇవ్వాళ మిమ్మల్ని చూస్తుంటే మీతో ఎక్కువ పరిచయం చేసుకోవాలనే కోర్కె ప్రబలుతోంది.'

ఎఫెక్టు బాగా రావడానికి కొన్ని క్షణాలు విరామం వదిలి 'సుధగారూ!' అని పిలిచాడు గొంతులో తియ్యదనం మేళవించేందుకు శ్రమపడుతూ.

ఆమె అతనివంక చూడక తప్పిందికాదు.

జాలిచూపులు చూస్తూ 'నామీదకోపమా మీకు!' అని అడిగాడు.

'కోపమెందుకు? మీరెవరో నేనెవరో! అంది ఆమె ప్రశాంతంగా.

'అలా అనకండి సుధగారూ!...అబ్బ ఎంత చక్కటిపేరు. అమృతం చిలుకుతూ పలుకవలసిన మీరు అంత మానంవహిస్తూ మన పరిచయాన్ని భంగంచేయడం కోపం కాక ఏమిటి చెప్పండి' అన్నాడు.

ఆమె జవాబివ్వలేదు. తిరిగి అందుకున్నాడు: మిమ్మల్ని చూసిన తొలిక్షణంలోనే అప్రయత్నంగా మీకు వశున్నిఅయిపోయాను, దాసుణ్నిగా మారిపోయాను. కరుణించినా, కోపించినా. '

ఆమె అడ్డుతగిలి "విచిత్రధోరణిలో మాట్లాడుతున్నారే మీరు' అనడంతో అతడు ఆగాడు. తమాయించుకున్నాడు.

"సుధగారూ! మీతో పరిచయంకొద్దినిమిషాలక్రిందనే ఏర్పడినా ఎన్నో సంవత్సరాల


## జమ్మి వారి "లివర్ క్యూర్"

పసిబిడ్డల లివర్ అండ్ స్ప్లీన్ వ్యాధులకు


క్రమమైన నెలవారి కార్యక్రమం.

పసిపాపల లివర్ & స్ప్లీన్ వ్యాధుల విషయంలో మా ఖాయదారులసుఖ, సౌఖ్యముల నిమిత్తము,మా డాక్టరుగారు యీక్రింది ప్రదేశములలో ప్రతినెల నిర్ణీతమైన తేదీలలోను, గంటలలోను, తగిన సలహాలిచ్చుటకై హాజరులో నుండగలరు.

| స్థలము | తేదీ | వేళ | అడ్రసు |
|---|---|---|---|
| నెల్లూరు | 6 | ఉ॥ 9-11 | అజంతా హోటల్, ట్రంకురోడ్. |
| సికిందరాబాద్ | 8 | ఉ॥ 9-12 | తాజ్ మహల్ హోటల్, సరోజినీదేవిరోడ్. |
| హైదరాబాద్ | 9 | ఉ॥ 9-12 | న్యూతాజ్ మహల్ హోటల్,(లాడ్జింగ్ సెక్షన్, ఓల్డ్ ఇండియా కాఫీ హౌస్, రెసిడెన్సీరోడ్. |
| తెనాలి | 12 | ఉ॥ 9-11 | కన్యకాపరమేశ్వరి సత్రం. |
| గుంటూరు | 14 | ఉ॥ 9-11 | మెసర్సు మెడికల్ స్టోర్సు, కొత్తపేట. |
| మచిలీపట్నం | 16 | ఉ॥ 9-11 | మెసర్సు ఆనంద ఫార్మసీ, కెమిస్ట్సు, మెయిన్‌రోడ్. |
| రాజమండ్రి | 19 | ఉ॥ 9-11 | మెసర్సు ఈశ్వరదాస్ & కంపెని, జాండు కంపెనీ ఏజెంట్లు,8/101 ఇన్నిస్‌పేట. |
| భీమవరం | 20 | ఉ॥ 9-11 | మెసర్సు ప్రసాద్ సన్సు&కం, కెమిస్ట్సు, |
| జంషడ్‌పూర్ | 15 | ఉ॥ 9-11 సా॥ 4-6 | సిటీ కెమిస్ట్సు, సాక్చి. |
| ఖరగ్‌పూరు | 4 | ఉ॥ 9-11 సా॥ 3-5 | మెసర్సు యునైటెడ్ మెడికల్ స్టోర్సు, కెమిస్ట్సు & డ్రగిస్ట్సు: ఎన్. టి. ఇ. 155, రైల్వే మార్కెటు. |

## జమ్మి వెంకటరమణయ్య & సన్సు,

బ్రాంచిలు: 17/283-హిందీవీధి, గాంధీనగర్, బకింగ్‌హాంపేట పోస్టు, విజయవాడ-2. * ఓరుగంటివారివీధి, విజయనగరంసిటీ.
* 132/1, మహాత్మాగాంధీ రోడ్, కలకత్తా.



"బిలియర్డ్స్ ఆట"

[చిత్రకారుడు: ఎస్. వి. రామారావు. ఢిల్లీ, నేషనల్ గాలరీ ఆఫ్ మోడరన్ ఆర్టువారు తీసుకున్న చిత్రం.]

పరిచయంవున్నట్లుగా వుంది. నన్ను అన్ని విధాలా లోబరచుకున్నారు. మనసులోని మాట ఒకటి నివేదించుకుంటే నాపైన ఆగ్రహిస్తారా?' అని ప్రాధేయపూర్వకంగా అన్నాడు.

"అసలు సంగతి అర్థంకాకుండా మాట్లాడుతున్నారు" అంది ఆమె.

తాను జయంపొందడానికి ఇదే మంచి అదను అనుకున్నాడు. అదీగాక చీకటికూడ పడింది. లైట్లువేశారు. ఆమె అక్కడనుంచి వెళ్ళిపోయే ప్రమాదంకూడవుంది. అందుకని త్వరపడుతున్నాడు.

అతడు ఆమెకు దగ్గరగా జరిగాడు.

ఆమె చేతివ్రేళ్ళను తాకుతూ 'మీ ప్రేమదాసుణ్ని కనికరించరా' అన్నాడు మెల్లగా వూపిరిబిగపెట్టి.

ఆమె తన చేతిని వెనక్కు లాక్కుంది. అవతలకు జరుగుతూ "క్షమించండి" అంది.

నైట్‌క్వీన్‌చెట్లు వుండటంవల్ల వచ్చే పోయేవాళ్ల కళ్ళలో వెంటనే పడకుండా వున్నందుకు అతడు సంతోషిస్తున్నాడు.

కాని సదవకాశం జారిపోతోందేమోనని ఆత్రుతపడుతున్నాడు. ఆమె ముఖభంగిమ వుత్సాహకరంగా లేదు. కాని అతడు నిరుత్సాహం చెందలేదు.

ఆమెకు బాగా దగ్గరగా జరిగాడు. ఈసారి ఆమెచేతిని గట్టిగా పట్టుకున్నాడు. 'నన్నే మీరు క్షమించాలి. నాపైన కృప చూపాలి. మీ ప్రేమకు పాత్రుణ్నిగా చేయండి నన్ను' అన్నాడు ఆవేశంతో తగ్గుస్వరంలో.

ఆమె అతనిచేతిని గట్టిగా విదిలించింది. లేచి నుంచుంది.

వానిటీబాగ్ తెరిచింది.

లోపలినుంచి చిన్న విజిల్ తీసి గట్టిగా వూదింది.

అతడు దిగ్భ్రాంతి చెందాడు. ఏమీ అర్థంకాలేదు. భయంతో కంపించాడు. పారిపోదామా అనుకున్నాడు.

అప్పటికే పార్కులో కొందరు జనంతమవైపు వస్తున్నారు. వారి వెనుకనుంచి సబ్ ఇన్‌స్పెక్టరు, కానిస్టేబిలు వస్తున్నారు. అతని మొహం వివర్ణమైపోయింది.

ఇన్‌స్పెక్టరు ఆమె దగ్గర్నుంచి విజిల్ అందుకుంటూ, 'ఎక్స్‌క్యూజిమీ మాడం ఫర్ ది ట్రబుల్' అన్నాడు.

'ఇతన్ని స్టేషనికి తీసుకుపదవోయ్' అని కానిస్టేబులుకు పురమాయించాడు.

*  *  *

ఆమర్నాడు స్థానిక పత్రికల్లో 'బాక్సు' కట్టి ప్రచురించినవార్త: 'ఈమధ్యపట్నంలో యువతులను కొందరు యువకులు నానా ఇబ్బందులపాలు చేస్తున్నట్లు, వంచిస్తున్నట్లు పోలీసు వారికి చాల ఫిర్యాదులు వస్తున్నాయి. రోడ్డు వెంబడిపోయే యువతులను కవ్వించడం, గుర్నాపలాడడం, పార్కుల్లోగాని యితరత్రాగాని ఒంటరిగా కన్పించే యువతులవద్దచేరీ అనవసరప్రసంగం చేయడం, మాయమాటలతో వారిని వలలో వేసుకోవడం జరుగుతోంది. పోలీసువారు వీటిని అగికట్టడానికి కట్టుదిట్టమైన చర్యలన్నీ తీసుకుంటున్నారు.

'నిన్న సాయంత్రం స్థానిక పార్కులో పోలీసువారు 'ట్రాప్' వేసి యీకోవకు చెందిన వెంకటప్పయ్య అనే పాతికేళ్ళ యువకున్ని పట్టుకున్నారు. సంక్షేమశాఖకు చెందిన ఒక వుద్యోగస్తురాలు పోలీసువారికీ ఈ విషయంలో తోడ్పడింది. ఇలాంటి యువకులను పట్టకోవడంలో ప్రజలు తమకు తోడ్పడవలసిందిగా పోలీసువారు కోరుతున్నారు.' ★


## పూవు మీ అదృష్టం చెప్పగలదు



మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్నీ, మీ సరియైన దర్యనుగురించిన్నీ మీరు తెలుసుకోవగోరినట్లయితే ఒక పోస్టు కార్డుపైన మీకు యిష్టమగు ఒక పువ్వుపేరున్నూ, మీరు వ్రాయు తేదీ, వేళ వివరములున్నూ, మీ సరియైన చిరునామాయున్నూ వెంటనే వ్రాసి పంపండి.

జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి, మీరు కార్డువ్రాసిన తేదిలగాయతు 12మాసములలోను మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవితమార్గము, ఏ వ్యవహారములో మీకు జయముకలుగునో, మీ ఉద్యోగం విషయంలో మంచిచెడ్డలు, మార్పులు, ఆరోగ్యవిషయము, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, నిధినిక్షేపములు, లాటరీ, అకస్మాత్ద్రవ్యలాభము మొదలగు వానినిగురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు. 1-4-0 లకు మాత్రము వి. పి. గా పంపగలము. (వి. పి. చార్జీలు ప్రత్యేకం) దుష్ట్రగహము లేవయినా వున్న యెడల శాంతిచేయు విధానంకూడా తెలుపగలము. వివరములు మా పూచీపైన పంపబడును. మేము పంపిన భోగట్టా మీకు తృప్తిగా నుండనియెడల పైకము వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించి చూడుడు. మీ అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

Pt. DevDutt Shastri, Raj Jyotishi (WP-13) Jullundur City.